మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఎంపిడిఓకు పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీసు

**కంది, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ప్రొబేషన్ కాలం గడువు ముగిసినా రెగ్యూలరైజేషన్ గురించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడనందున తెలంగాణ పంచాయితీ సెక్రెటరీస్ ఫెడరేషన్ (టిపిఎస్ ఎఫ్) పిలుపు మేరకు సమ్మె చేసేందుకు నిర్ణయించినట్లు జూనియర్ పంచాయితీ అధికారులు ఎంపిడిఓ, ఎంపిఓలకు సోమవారం నోటీసు అందచేశారు. తమను వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీఓ విడుదల చేయాలని జూనియర్ పంచాయితీ అధికారులు డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు అందరిని జెపిఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పిరియడ్‌లో భాగంగా పరిగణించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలన్నారు. మృతి చెందిన జూనియర్ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యర్థులకు పదోన్నతలు కల్పించాలన్నారు. 317జీఓతో నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాం చేయాలని, స్పౌస్ బదిలీలకు, పరస్పర బదిలీలలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఉపకరణములకోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోండి

### ఐకెపి ఎపియం కుమార్

**న్యాల్‌కల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

సహాయక ఉపకరణముల కోసం దివ్యాంగులు ఈ నెల 25వ తారీఖు లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ఐకెపి ఎపియం కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుమార్ కథనం ప్రకారం... వికలాంగులు తమ అన్ని ధృవపత్రాలతో ధరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి ఉపకరణాలు అందచేయడం జరుగుతుందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను శారీరక వైకల్యము, బదిరులు, అంధులు, మానసిక దివ్యాంగుల సహాయార్థము రెట్రోఫిట్టెడ్ మటోరైజ్డ్ వెహికల్స్, బాటరీ2ఈ వీల్ చైర్స్, లాప్‌టాప్స్‌లు, డైసి ప్లేయర్స్ 4జి స్మార్ట్ ఫోన్లు, ట్రై సైకిళ్లు, వీల్‌చైర్స్, చంక కర్రలు, వినికిగి యంత్రాలు, అంధుల చేతి కర్రలు,స్మార్ట్ కేన్ డివైసెస్, టియల్‌యం కిట్స్ పంపిణి చేసేందుకు ప్రభు త్వం నిర్ణయించిందని, అందుకు అర్హులైన వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుని లబ్దిపొందాలని కుమార్ సూచించారు.



మాజీ సిఎం చంద్రబాబు నాయుడితో గంగాధర్‌రావు

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగాధర్‌రావు

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్17 ప్రభాతవార్త:** తెలంగాణ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామానికి చెందిన ఏకే. గంగధర్‌రావును నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. ఈ సందర్భంగా గంగాధర్‌రావు మాట్లాడుతూ దివంగత సీఎం ఎన్టీఆర్ 1982లో టీడీపీ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేటి వరకు పార్టీ మారకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. పదవుల కోసం, కాంట్రాక్టుల కోసం పార్టీలు మారే నేటి సంస్కృతిలో పార్టీలు మారకుండా నిజాయితీగా పార్టీ నియమ నిబంధనలను అనుసరిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎన్నో ఒడిదొడుకులకు తట్టుకొని చంద్రబాబు నాయుడికి విధేయుడిగా ఉంటూ నేటికి పార్టీనే నమ్ముకొని పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతానన్నారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి కృషి చేసిన చంద్రబాబు నాయుడు, పార్టీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సురభీ కెమికల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలి

### కలెక్టరేటుకు తరలిన వడ్డేపల్లి, ఇతర గ్రామాల ప్రజలు



కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళుతున్న వడ్డేపల్లి గ్రామల ప్రజలు

**హత్నూర ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామం పరిధిలో ఏర్పాటు చేస్తున్న సురభీ కెమికల్ పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ సోమవారం హత్నూర మండలం వడ్డేపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,రైతులు పెద్దల ఎత్తున సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యలయానికి చేరుకోని తమ అందోళనను వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల పరిధిలోని ప్రజలుకలెక్టర్ కార్యలయం వరకు ర్యాలీగా వెళ్లీ, కలెక్టర్ కార్యలయంలో వినతి పత్రంను అందజేశారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ సురభీ కెమికల్ పరిశ్రమ ఏర్పాటు వల్ల చుట్టు పక్కల 5వేల నుండి 6వేల ఏకరాల వ్యవసాయ భూములు పంటలు పండించడానికి పనికి రాకుండా పోతాయని, గాలి,వ్యాయు కాలుష్యం అధికమవుతుందని రాబోయో రోజుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. సురభీకి పరిశ్రమకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని వారు వినతి పత్రంలో కోరారు.

## ఎర్రవల్లికి జాతీయ స్థాయి అవార్డు



ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న ఎర్రవల్లి సర్పంచ్ భాగ్యబిక్షపతి

**మర్కుక్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి జాతీయ స్థాయిలో సోలార్ వినియోగంలో గ్రామ్ ఉర్జా స్వరాజ్ పంచాయతీ విశేష్ పురస్కారానికి ఎంపికైంది. సోమవారం ఢిల్లీలో వరకు విజ్ఞాన్ భవనంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, జాతీయ గ్రామీణ రూరల్ డెవలప్మెంట్ మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, ఢిల్లీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కపిల్‌మోరేశ్వర్‌పటేల్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుల చేతులమీదుగా సర్పంచ్ భాగ్యబిక్షపతి, పంచాయతీ కార్యదర్శి వికాస్‌రెడ్డిలు జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యబిక్షపతి మాట్లాడు తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఉత్తమ గ్రామపంచాయతీ, సర్పంచ్ అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హన్మంతరావు, డిపిఓ దేవకిదేవి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

**జహీరాబాద్ (మొగుడంపల్లి), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని టిఎస్ ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలోని ఆయా వార్డులను శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డాక్టర్, సిబ్బందికి సూచించారు. రోగులకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. మందుల స్టాక్ రిజిస్టార్‌ను ఎప్పటికి అప్పుడు నమోదు చేస్తూ ఉండాలన్నారు. మందుల కొరత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడాలేని విధంగా

# సిఎం కేసిఆర్ పాలన

**60 యేండ్ల సిద్దిపేట కలలను నిజం చేశారు**
**బిజెపి, కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం దండగా అనడం సరికాదు**
**ఆత్మీయ సమ్మేళనంలో : మంత్రి హరీష్‌రావు**



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఢిల్లీలో, గాంధీ భవన్‌లో కూర్చొని బిజెపి, కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు దండగా అని మాట్లాడుతున్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పారుతున్న కాల్వల్లో ముంచితే పండగో దండగో తెలుస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సిద్దిపేట అర్బన్ మండల బిఆర్ఎస్ అత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొనే ముందు రంగధాంపల్లి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మిట్టపల్లిలో బిఆర్ఎస్ జెండాను అవిష్కరించారు. అనంతరం అయన అత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ లేకుంటే రాష్ట్రం వచ్చేది కాదని జిల్లా ఏర్పాటు అయ్యేది కాదని ప్రాజెక్టుల నిర్మాణం కాకపోవునని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగు నీరు అందించడం వలన కెసిఆర్ అనే అద్భుతమైన దీపంతోనే నేడు రాష్ట్రంలో 56 లక్షల ఎకరాలలో వరి పంట పండిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పారుతున్న నీటితో చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు మండుటెండల్లో సైతం మత్తళ్లు దూకుతున్నాయన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు తీసుకవచ్చి సిఎం కెసిఅర్ రైతుల పాదలు కడిగారని తెలిపారు. సిఎం కెసిఆర్ కావడంతోనే 60 యేండ్ల సిద్దిపేట కలలను నిజం చేశారని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయని బిజెపి, కాంగ్రెస్ నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట ప్రాంతం నాడు కరువుగా ఉంటే నేడు కల్పతరవుగా మారిందన్నారు. అత్మహత్యలు అకలి చావులు లేవన్నారు. కెసిఅర్ రైతుల కోసం పని చేస్తున్నారని..రైతు గౌరవం పెంచుతున్నారని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధి తెరిచిన పుస్తకమన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం పాలన సాగుతుందన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం అభివృద్ధిలో హైటెక్ సిటిగా మారిపోయిందన్నారు. జీవితం ఉన్నంత కాలం సిద్దిపేట ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, వేలేటీ రోజాధ శర్మ, రవీందర్‌రెడ్డి, ప్రవళిక, రవీందర్‌రెడ్డి, మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, ఎద్దు యాదడిరి, అల్లం ఎల్లం, కనకమల్లయ్య, నాగిరెడ్డి, పయ్యావుల రాములు, కమలాకర్‌రావు తదితరులు మాట్లాడారు. సమ్మేళనంలో పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సబిత, శ్రీనివాస్‌రావు, చంద్రకళ, కోమల, జనార్ధన్‌రావు, నరేష్, విజయ్, శ్యాం, వర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా నాంచారుపల్లికి చెందిన బాలిక ఎరుక చెబుతానమ్మ..ఎరుక చెబుతా నంటూ మంత్రి హరీష్‌రావుకు చెప్పిన జోస్యం అందరిని అశ్చర్యపరిచింది.

## పది, ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**కలెక్టర్ రాజర్షిషా సంబంధిత శాఖల అధికారులకు సూచన**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, ఏప్రిల్17 ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఈ నెల 25 నుండి మే 4 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ ఇటీవల నిర్వహించి పదవ తరగతి పరీక్షల మాదిరే అందరు అధికారులు పకడ్బంధీగా సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో పదవ తరగతికి సంబంధించి 466 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్‌కు సంబంధించి 969 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి 3 పరీక్షా కేంద్రాలను, అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం సీసీ కెమెరాల నిఘాలో పనిచేయాలని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలీస్ బందోబస్తుతో ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేయాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు షెడ్యూల్ ప్రకారం బస్సులు నడపాలని, పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను తెలంగాణ ఓపెన్‌స్కూల్.ఓఆర్‌జీ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని, మొబైల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్‌కు అనుమతి లేదని, పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలన్నారు. ఏమైనా సందేహాలుంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 08452 295622కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజవాణిలో డీఆర్‌డీవో శ్రీనివాస్‌తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి 89 వినతులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణి, భూ సమస్యలకు సంబంధించిన వినతులతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించినవే. కాగా పింఛన్లు, మహిళా శిశు సంక్షేమం, జిల్లా పంచాయితీ అధికారి, అటవీ శాఖ, మున్సిపాలిటీ తదితర శాఖలకు సంబంధించి వచ్చిన వినతులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ సకాలంలో పరిష్కరిస్తూ ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో సత్యసాయి సేవా సంస్థ, హవేళిఘనపూర్‌కు చెందిన రాజరాజేశ్వరి బిన్నీ మాడ్రన్ రైస్‌మిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు వెంకటశైలేష్, సాయిబా బా, విజయశేఖర్‌రెడ్డి, నాగరాజు, ఆశాకుమారి, బ్రహ్మాజీ, ఇందిరా, జెంలా నాయక్, కమలాకర్, రాధాకిషన్, నర్సయ్య, శశిభూషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

**జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి**



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ముత్తిరెడ్డి

**చేర్యాల,ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి అన్నారు. సోమవారం స్థానిక వాసవి గార్డెన్‌లో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాల కడుపు మండుతుందన్నారు. కళ్యాణ లక్ష్మికోసం 6కోట్లు, షాది ముబారక్ 50లక్షలు, మూడు కోట్లతో ఇంటిగ్రేటెడ్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, 9 కోట్లతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి, రైతు బంధుకోసం 27కోట్లు ఖర్చు చేసిందని అన్నారు.బిఆర్ఎస్ అంటేనే అభివృద్ధి...అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ అని ముత్తిరెడ్డి తెలిపారు. బీజేపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సింది పోయి పిట్టలదొర మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారనన్నారు. ఉన్న ఊరులో ఓటు హక్కులేని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యంగా ఉందన్నారు. ప్రతిపక్షాలకు ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకొస్తున్నారే తప్పా అభివృద్ధి గుర్తుకొస్తలేదానని మండిపడ్డారు. అంతకు ముందు పెద్దచెరువు కట్ట పక్కన కడుతున్న మత్తడి కాలువను పరిశీలించారు. వర్షాకాలం వచ్చేలోపే మత్తడి కాలువ పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలోని బీడీకాలని సమీపంలో నిర్మిస్తున్న నూతన వైద్యశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ మంగోలు చంటి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, ముస్త్యాల తార యాదగిరి, చేర్యాల మాజీ సర్పంచ్ ముస్త్యాల అరుణ, గుస్క రాందాస్, భూమిగారి రత్నం, రామగల్ల బాబు, భూరగోని తిరుపతి, కందుకూరి సిద్దిలింగం, పచ్చిమడ్ల సిద్దిరాములు,శివగారి అంజయ్య, చింతల పర్శరాములు, మాజీ ఎంపిపి శ్రీధర్, మానస, తాడెం రంజిత కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న రమణకుమార్

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా పోలీసు ఠాణాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారం అయ్యేలా పోలీసు అధికారులు బాధ్యతాయుతంగా తమ వంతు కృషి సల్పాలని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రమణకుమార్ పోలీసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతరం నిఘా ఉండేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యే చొరవ తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లలను గుర్తించి తగు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలకు రోడ్డు మరమ్మత్తులే కారణమయితే ఆర్‌అండ్‌బి అధికారులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, స్మార్ట్ ఫోన్‌ల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గుర్తున్నా, కొత్తవారైనా తమ ఫోన్‌లకు వచ్చే ఓటిపిలు, పాస్‌వార్డులు ఇతరులతో పంచుకోకూడదన్నారు. పోలీసు కళాబృంధం ఆధ్వర్యంలో నాటకాల రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ టి ఉషావిశ్వనాథ్, సంగారెడ్డి, పటాన్‌చెరువు, జహీరాబాద్, నారాయణఖేడ్ డిఎస్‌పిలు రవీంద్రారెడ్డి, భీమ్‌రెడ్డి, రఘు, వెంకట్‌రామిరెడ్డి, డిసిఆర్‌బి డిఎస్‌పి బాలాజీ, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ బి రమేష్, యస్‌బి ఇన్స్‌పెక్టర్ మహేష్ గౌడ్, జిల్లాలోని ఆయా ఠాణల సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌గా మచ్చేందర్ సింగ్



ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌గా హోతి (బి) డైరెక్టర్ మచ్చేందర్ సింగ్, వైస్ చైర్మన్‌గా మన్నాపూర్ డైరెక్టర్ హరిసింగ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు జిల్లా కోపరేటివ్ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని సుభాష్‌గంజ్‌లో గల ఇప్పేపల్లి సొసైటీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించగా 12 మంది సొసైటీ డైరెక్టర్లకు గాను 8 మంది డైరెక్టర్లు హాజరయ్యారు. సొసైటీ చైర్మన్‌కు, వైస్ చైర్మన్‌కు ఒక్కరు చొప్పున నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసినట్లు ప్రసాద్ ప్రకటించారు. మార్చి 17న సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా అది నెగ్గడంతో కొత్త చైర్మన్ ఎన్నికల నిర్వహించినట్లు పేర్కొన్నారు. కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా ఎన్నికల మచ్చేం దర్‌సింగ్, హరిసింగ్‌లను మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎంజి రాములు, బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో మాజీ ఉప ముఖ్యమంత్రి

**రామచంద్రాపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్‌రాజనర్సింహా పాల్గొన్నారు. ఇఫ్తార్ విందుకు హాజరైన దామోదర్ రాజనర్సింహాను కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. పటాన్‌చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాల శ్రీనివాస్‌గౌడ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో దామోదర్ రాజనర్సింహా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నిష్టనియమాలతో ముస్లిం సోదరులు రోజాలు ఉంటరని, రోడ విడుపుకై ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రంజాన్ మాసం మత సామరస్యాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ముస్లిం సోదరులకు దామోదర్ రాజనర్సింహా రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలుపుతూ భోజనం వడ్డించారు. తెలంగాణ మైనార్టీ ప్రెసిడెంట్ సోహైల్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనీల్‌కుమార్, మాజీ కార్పోరేటర్ పసాన్‌దేవ్, పటాన్‌చెరువు నియోజకవర్గ ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నాయ కులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా

## భద్రాచలం ఏఈఓకు రామకోటి పుస్తకం అందజేత



పుస్తకం అందజేస్తున్న రామరాజు

**గజ్వేల్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామకోటి రామరాజు సోమవారం భద్రాచలం ఏఈఓ శ్రావణ్‌కుమార్‌కు రామకోటి పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రావణ్‌కుమార్ రామ నామాన్ని స్మరిస్తూ రామకోటి పుస్తకంలో రామ నామాలను లిఖించి తన భక్తిని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక రామ నామాన్ని లిఖించాలన్నా, స్మరించాలన్నా ఎన్నో జన్మల పుణ్యఫలం కావాలన్నారు. శాశ్వతమైనది రామ నామమే అని గత 25 సంవత్సరాల నుండి నిర్విరామంగా లిఖింపజేస్తూ వారికి ఉచితంగా పుస్తకాలను అందిస్తూ చదువురాని వారితో సైతం రామ నామాన్ని లిఖించేలా ప్రోత్సహించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనమన్నారు. ఎన్నో దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామకోటి రామరాజుకు భద్రాచలం దేవస్థానం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయన్నారు.



మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

## ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించడం సరికాదు

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**మిరుదొడ్డి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించడం సరికాదని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నరేగ సంఘర్షణ మోర్చా అధ్వర్యంలో ఉపాధి హామీని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ వంద రోజుల ధర్నా నిర్వహిస్తున్నారు. సోమవారం నాటికి 54వ రోజుకు చేరుకోవడంతో తెలంగాణ, జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు చెందిన కూలీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ కోట్లాది మంది రైతు కూలీలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకానికి ప్రతి బడ్జెట్‌లో నిధులను కేంద్ర ప్రభుత్వం సిగ్గు చేటన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టంను రద్దు చేయాలన్నారు. కూలీల ఫోటోలను రెండుసార్లు అన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలనే షరతు వలన కూలీలు పనులు కోల్పోతున్నారన్నారు. ఈ ఏడు బడ్జెట్‌లో 63 వేల కోట్లు కేటాయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వలన కూలీలకు వేసవి అలవెన్స్ రావడం లేదని మంచినీరు, పార, గడ్డపార పనులకు చార్జీలు చెల్లించడం లేదన్నారు. ఎన్ఎంఎస్ఎస్‌ను రద్దు చేయాలని కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించి పనిదినాలను 200 రోజులకు పెంచాలన్నారు. ధర్నాలో నిర్మల, పులి కల్పన, శాంతమ్మ, భీమ్మప్ప, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌కు సన్మానం



డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మర్కుక్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** ముదిరాజ్ మహాసభ మహిళ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆడిటోరియంలో నిర్వహించిన ముదిరాజ్ మహిళల సమావేశానికి ముఖ్య అతిథిగా శాసన సభ డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు లింగ శ్రీలత, ములుగు మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షురాలు నర్సంపల్లి లక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ బండ్ ప్రకాష్‌ను, ముదిరాజ్ మహాసభ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. అనంతరం లింగ శ్రీలత మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రాణించాలని, వారి సమస్యలపై ఉద్యమించాలని సూచించారు.

## గుండె నొప్పి ఎవరికీ చెప్పి రాదు



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రాజశేఖర్

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి బాలేషంగౌడ్ అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలేషంగౌడ్, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కొద్ది కాలంగా గుండెనొప్పి వయస్సుతో నిమిత్తం లేకుండా వస్తుందని, అలాంటి సమయంలో వారిని వెంటనే రక్షించాలంటే సిపిఆర్ చేయాలన్నారు. అంతకు ముందు డాక్టర్ రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శులకు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి గుండె నొప్పి వచ్చిన వారిని సిపిఆర్ చేసి ప్రాణాలు ఎలా రక్షించాలో ప్రయోగ శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, తహసీల్దార్ రఘువీరారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మజార్, జూనియర్ అసిస్టెంట్ అనిత, యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, మల్లేశం, కృష్ణారెడ్డి, సతీష్, అయిలయ్య, సత్యం, వేణు, ఈ-పంచాయతీ ఆపరేటర్లు చిలుముల కృష్ణ, లక్ష్మి, నర్సింలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**చేర్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో 1కోటి 25లక్షల వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ దళితుల అభివృద్ధి, దళితుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, దళితులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి, వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ చంటి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, ముస్త్యాల తార యాదగిరి, చేర్యాల మాజీ సర్పంచ్ ముస్త్యాల అరుణ, గుస్క రాందాస్, భూమిగారి రత్నం, రామగల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు మున్సిపల్ చైర్మన్ ఇఫ్తార్ విందు

**గజ్వేల్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు సోమవారం గజ్వేల్ పట్టణంలోని తంజుముల్ మజీద్‌లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఆర్ మైనార్టీల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. గజ్వేల్ పట్టణంలో షాదిఖానా, మదీనా కాంప్లెక్స్‌తో పాటు తంజుముల్ మజీద్‌ను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముస్లీం మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులు పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు యూసుఫొద్దీన్‌కు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఖర్జూరా తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, గజ్వేల్ ఏసిపి రమేష్, స్థానిక కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు విరాసల్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# మానసికోల్లాసానికి క్రీడలు దోహదం : ఎంపి



లింగారెడ్డిపల్లిలో బ్యాటింగ్ చేస్తూ క్రికెట్ ఆడుతున్న ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి

**రాయపోల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని మెదక్ ఎంపి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం లింగారెడ్డిపల్లి గ్రామంలో కెపిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి దౌల్తాబాద్ మండల టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువతకు క్రీడలు మానసికోల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందన్నారు. త్వరలో ఉమ్మడి దౌల్తాబాద్ మండలానికి మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానని తెలిపారు. అదేవిధంగా యువకులు బయటకు ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరికైనా హెల్మెట్ కొనేస్తోమత లేనివారిని సొంత డబ్బులతో హెల్మెట్‌లను అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, నాయకులు రాజిరెడ్డి, పాల రమాగౌడ్, ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నర్సింహారెడ్డి, ముంగాజిపల్లి సర్పంచ్ రామెల్ల స్వామి, నాయకులు వెంకట్‌గౌడ్, కొండారి గణేష్, రామచంద్రంగౌడ్, సత్యనారాయణ, మల్లాగౌడ్, జానార్ధన్‌రెడ్డి, చిన్నొల్ల రాజు, రాజేశ్వర్‌రెడ్డి, నందు, శ్రీధర్, బార్గవ్, మహేష్‌గౌడ్, రాజు పాల్గొన్నారు

# పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి

### మంత్రి హరీష్‌రావు





మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** కబ్జాలో ఉన్న భూమిపైన సర్వహక్కులు కల్పించిన సిఎం కెసిఆర్ పనిచేసే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం పట్టణంలోని 148 మంది లబ్ధిదారులకు 58,59 జీవోల కింద ధృవీకరణ పట్టా పత్రాలు అందజేసి మాట్లాడారు. ఏళ్లతరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా జరగని పనిని పూర్తిచేయించి మిమ్మల్ని ఇంటికి పిలిపించి మీ చేతికి పట్టా అందించి భోజనం పెట్టించి పంపిస్తున్నామన్నారు. సిద్దిపేటలో ఇప్పటివరకు 569 మందికి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆకుపచ్చ, ఆరోగ్య సిద్దిపేట కావాలన్నదే నా కల అన్నారు. కార్యక్రమంలో ఎంపి ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్ విజయసాయి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, పార్టీ శ్రేణులు కొండం సంపత్‌రెడ్డి, రాజనర్సు, జాప శ్రీకాంత్‌రెడ్డి, సాకి అనంద్ పాల్గొన్నారు.

**వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ**

జిల్లా కేంద్రంలోని బాల సదనంలో రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి 150 మంది వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, సాకి అనంద్ తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం సేకరణ మద్దతు ధర సమీక్షా**

సిద్దిపేట సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి హరీష్‌రావు యాసంగి 2022-23 పంట కాలం వరి ధాన్యం సేకరణ మద్దతు ధర, ఫామ్ అయిల్ పంట సాగు, భూగర్భ జలాల పెంపుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో 57 లక్షల ఎకరాల్లో ధాన్యం పండిందని దేశానికి, రాష్ట్రానికి మోడల్‌గా నిలిచిందన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రం ధాన్యం కొనుగోలు చేసి ఇప్పుడు కొనుగోలు చేయమని చేతులెత్తేసిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైనా సామాగ్రి సమాకుర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వారం, పది రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో డబ్బులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ శ్వేత, ఎంఎసి చైర్మన్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

**బెజ్జంకి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అయన పాల్గొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ముస్లింలకు రంజాన్ కానుకగా బట్టలను పంపిణీ చేసి మాట్లాడారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌లకు సమానంగా వారి వారి పండుగలకు అనుగుణంగా కానుకలను అందిస్తున్న ఎకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వామన్నారు. రాష్ట్రంలో ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలనే సంకల్పంతో సిఎం కెసిఆర్ కానుకలను అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సంఘం మండల అధ్యక్షులు బాబు మీయా, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శేఖర్‌బాబు, బోనగిరి శ్రీనివాస్, దీటి రాజు, తహశీల్దార్ విజయప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

**వర్గల్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వేలూరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అన్నప్రాసన, గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సిడిపిఓ వెంకటరాజమ్మ, సూపర్వైజర్ సునీత, గ్రామ సర్పంచ్ పాపిరెడ్డిలు హాజరై చిన్నారులకు అన్నం తినిపించారు. అలాగే గర్భవతులకు శ్రీమంతాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పౌష్టికాహారం, తల్లిపాల ఆవశ్యకత, రక్తహీనతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సందీప్, ఉపసర్పంచ్ మధు, ఏఎన్ఎం పద్మజ, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, అంగన్‌వాడీ టీచర్ హరిత, నాగమణి, ఆశ వర్కర్ సంతోష, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడవద్దు : ఎంపిపి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఉపాధి హామి పనుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆవుల భాగ్య లక్ష్మీరెడ్డి సూచించారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలో ఉపాధి కూలీలతో ఆమె మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో ఉపాధి హామి పనులు చేస్తున్న కూలీలు మంచి నీళ్లు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని, కొలతల ప్రకారం కూలి అందచేయాలని తెలిపారు. ఆమె వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆవుల గోపాల్‌రెడ్డిలు, సిబ్బంది ఉన్నారు.

## గజ్వేల్‌లో కనుల పండువగా రథోత్సవం

### -పాల్గొన్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** పట్టణంలోని పురాతన శ్రీసీతారామ ఉమా మహేశ్వరాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీసీతా రామ ఉమామహేశ్వర దేవాలయాన్ని ప్రభుత్వం అన్ని హంగులతో అభివృద్ధి చేయడంతో మూడు రోజుల నుండి పెద్దఎత్తున బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి రథోత్సవానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10గంటలకు ఆలయం నుండి ప్రారంభమైన మధ్యాహ్నం 12.30 గంటల వరకు రథోత్సవం అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు భక్తజనుల జయ జయ ధ్వానాలు, డప్పుచప్పుళ్ళు, మహిళల కోలాటం మధ్య ఊరేగింపు నిర్వహించి అక్కడి నుండి తిరిగి ఆలయానికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఆలయంవద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీధర్ రావు, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కౌన్సిలర్లు మామిడి విద్యారాణిశ్రీధర్, బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, నాయకులు కొట్టాల యాదగిరి, కళ్యాణ్‌కార్ నర్సింగరావు, తూం శ్రీధర్, సుంకరి బాల్‌కుమార్, గడియారం వెంకట్‌చారి, గడియారం స్వామి చారి, నాగరాజు, మొనగారి రాజు, హన్మంతరెడ్డి, మహేందర్, ప్రేమ్‌కుమార్, అమరేందర్, పురోహితులు రాజశేఖరశర్మ, నందబాలశర్మ, వాసుపంతులు, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## హారేరామ నామ స్మరణతో మార్మోగిని పార్థివేశ్వరాలయం

**గజ్వేల్, ఏప్రిల్ 17 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్‌లోని శ్రీ పార్థివేశ్వరాలయంలో హరేరామ హరేరామ రామ రామ హరే హరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరేహరే అంటూ శతకోటి హరేరామ నామ జప యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మర్కుక్ మండలంలోని పాండురంగ ఆశ్రమ పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించి ఈ కార్యక్రమానికి భక్తులు భారీఎత్తున తరలివచ్చారు. సుమారు 2వేల మంది భక్తులు హాజరుకాగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గం టల వరకు హరేరామ నామ సంకీర్తన చేశారు. జగదేవ్‌పూర్, దౌలాపూర్, గుర్జకుంట, వాసాలమర్రి, ఎర్రవల్లి, దామరకుంట, పీర్లపల్లి తదితర గ్రామాల నుండి భక్తులు హాజరై హరేరామ నామ జప యజ్ఞంను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో పాటు పార్థివేశ్వరాలయ కమిటీ సభ్యులు సూర ఆంజనేయులు, కుర్రె సాయిరెడ్డి, పొద్దుటూరి నరేందర్, పొద్దుటూరి భాస్కర్, మడిపడిగె రామకృష్ణ, తుమ్మ శ్రీనివాస్, మంగలిపల్లి సత్యనారాయణ, కుర్రె మహేందర్‌రెడ్డి, పొద్దుటూరి శ్రీనివాస్, పూదరి నర్సింలు, రాచకొండ రమేష్, గోపిశెట్టి అశోక్, అరునోజి అరవిందచారి, గుడాల రాధాకృష్ణ, భవానందం, నాగపురి రమేష్‌తో పాటు మహిళా భక్తులు సూర చంద్రకళ, మహంకాళి మహాలక్ష్మి, అర్థం రజిని, జువ్వల స్వప్న, సరిత, పొద్దుటూరి శ్రీలత, కుర్రె రాణి, తుమ్మ ఉమారాణి, గోపిశెట్టి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం

### ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సీపీఆర్‌పై ప్రజాప్రతినిధులు, అధికారులకు వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా చాలా మంది గుండె జబ్బుతో మృతి చెందుతున్నారని తెలిపారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులకు, అధికారులకు సీపీఆర్ పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సీపీఆర్ కార్యక్రమంపై అవగాహన పెంచుకుంటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కామున శ్రీనివాస్, వనితరవీందర్ రెడ్డి, కీసర పాపయ్య, ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు పండించిన చివరి గింజవరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఐకెపి, వెలుగు సిబ్బందికి ధాన్యం కొనుగోలు సెంటర్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వమే చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు ధాన్యం దళారులకు అమ్మిమోసపోవద్దన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్

## త్వరలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

**మెదక్ రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచవరం గ్రామంలో సోమవారం వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని, రైతులు వడ్లు తూర్పారపట్టే చెత్త, తాలు లేకుండా చూడాలన్నారు. వడ్ల తేమశాతం 17 కంటే తక్కువగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాచవరం ప్యాక్స్ చైర్మన్ సీతారామయ్య, రైతులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షుడిగా బండి రాజు



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం దృశ్యం

**కొల్చారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ముదిరాజ్ సంఘం మండల యువత అధ్యక్షుడిగా కోనాపూర్ గ్రామానికి చెందిన బండి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కొల్చారంలో ముదిరాజ్ యవకులు సమావేశమైన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అంసానిపల్లి గ్రామానికి చెందిన పుట్టి మధు, రమేష్, ప్రధాన కార్యదర్శిగా రంగంపేట గ్రామానికి చెందిన సుధాకర్, సహాయ కార్యదర్శిగా రాంపూర్ గ్రామానికి చెందిన నర్సింలు, కోశాధికారిగా అప్పాజిపల్లి గ్రామానికి చెందిన యాదగిరి, సోసల్ మీడియా కోఆర్డినేటర్‌గా వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహేష్, శేఖర్, ప్రచార కార్యదర్శిగా వరిగుంతం గ్రామానికి చెందిన చిన్నారపు రాములను ఎన్నుకున్నట్లు వివరించారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీహరి, అభిలాష్, సుధాకర్, సతీష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఎనగండ్లలో 'కంటివెలుగు' ప్రారంభం

**కొల్చారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** పేద, మధ్యతరగతి ప్రజల బతుకుల్లో కంటివెలుగు కార్యక్రమం వెలుగులు నింపుతుందని కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామ సర్పంచి దామన్నగారి వీరారెడ్డి, ఎంపీపీ మంజుల కాశీనాథ్ అన్నారు. సోమవారం ఎనగండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నగేష్, ఉప సర్పంచి సుమలత బాబు, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సుదర్శన్, ఆరోగ్య సిబ్బంది సుల్తానా, వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాజ నర్సమ్మ, శంకరయ్య దంపతుల కుమార్తె సుప్రియ వివాహానికి బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తెలు మెట్టెలు అందజేశారు. ఆయన తరపున పార్టీ మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్‌గౌడ్ పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**చేర్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** మండలంలోని కడవేర్గు గ్రామానికి చెందిన కొమ్ముల చంద్రమౌళి ఇటీవల ప్రమాదవాశాత్తు కింద పడి రెండు కాళ్ళు కోల్పోయిన వ్యక్తిని, అదే గ్రామానికి చెందిన అవుసుల నాగరాజు కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉళ్ళెంగల సేవ ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం పరామర్శించి ఇరువురి కుటుంబాలకు రూ.5వేల చొప్పు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతరుల మల్లేశం, సర్పంచ్ కొమ్ముల స్వప్న, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం, గ్రామ వాక అధ్యక్షుడు సిద్ధిలిం గం, వార్డు సభ్యుడు శ్రీనివాస్, శ్రీనివాస్, నారాయణ, నర్సయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు నాగే ంద్ర, నాగరాజు, వెంకటేష్, దేవేందర్, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సేవయే ఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

**గజ్వేల్, ఏప్రిల్ 17(ప్రభాతవార్త):** ప్రజాసేవే ఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ అధ్యక్షురాలు మహ్మద్ సుల్తాన ఉమర్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లో టిపిటిఎఫ్ భవనంలో ఎస్ఆర్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా బండారు రాజు, దేశబోయిన నర్సింలు, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌లు వ్యవహరించగా అనంతరం ఎస్ఆర్ ఫౌండేషన్ లోగో ఆవిష్కరించారు. రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుమన్‌కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మహ్మద్ సుల్తానాఉమర్ మాట్లాడుతూ ఎస్ఆర్ ఫౌండేషన్‌ను గజ్వేల్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్.ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు మహ్మద్ ముబాషీర్, ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహ్మద్ ఉమర్, ఆర్గనైజర్ వెంకటేష్, టిపిటిఎఫ్ నాయకులు వరప్రసాద్, కళాకారులు స్వామి, నవీన్, సాగర్ పాల్గొన్నారు

## పిహెచ్‌సిని సందర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

**జహీరాబాద్ (మొగుడంపల్లి), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని టిఎస్ ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలోని ఆయా వార్డులను శ్రీనివాస్ పరిశీలించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డాక్టర్, సిబ్బందికి సూచించారు. రోగులకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదన్నారు. మందుల స్టాక్ రిజిస్టార్‌ను ఎప్పటికి అప్పుడు నమోదు చేస్తూ ఉండాలన్నారు. మందుల కొరత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిని సందర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సీతారామరాజు వైద్య సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE Xth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**

**O. S. No: 3690 of 2022**

Between:
**State Bank of India**
TSRTC Branch, Hyderabad. ...Plaintiff

AND

**Boini @ Kolkunde Kistaiah**
S/o Agamaiah, Aged 59 years, Occ: Employee, R/o H. No 2-43, Budhera Village Munapally Medak District 502345. ...Defendant

**NOTICE**

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **04.05.2023.** Hence your are hereby directed to appear before the said court on **04.05.2023 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court//

**B. Sriram Kartik, S Kishore,**
Advocates, Plot No.22,
Sri Sai Nagar Colony,
Road No.4, GSI Post,
Hyderabad-068.



కృష్ణానగర్ కాలనీలో ఇఫ్తార్ విందు దృశ్యం

## విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**సదాశివపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మతసామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని నాగుల విజయకుమార్ అన్నారు. పట్టణంలోని కృష్ణానగర్ కాలనీలో నాగుల విజయకుమార్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నాగుల విజయకుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాగుల విజయకుమార్ మాట్లాడుతూ కృష్ణానగర్ కాలనీలో కులమతాలకు అతీతంగా పంగలను జరుపుకుంటామన్నారు. కోడూరు రమేష్, శ్రీధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఖైరత్, రఫీ, హాజీ, కైసర్, బాబా, తాహీర్, గౌస్, హర్షద్, ఖాజా, పాషా, ముస్తాక్, ఇమ్రాన్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**మనూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో యువ నాయకులు సిద్దారెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మహ్మదీయులు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసంలో నిష్టనియమాలతో రోజాలు ఉంటే ముస్లింలకు సిద్దారెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి సిద్దారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహబూబ్‌సాబ్, యూసుఫ్, ఖదీర, దస్తగిరి, షఫీ, జాకీర్, మోసిన్, సిరూర్ సాయిలు, జ్ఞానేశ్వర్, మహేష్, సంతోషం, హన్మంత్, వీరారెడ్డి, లక్ష్మణ్, జుకంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో పంచాయతీ కార్యదర్శుల నిరసన



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల దృశ్యం

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ప్రొభిషన్ కాలాన్ని పూర్తిచేసుకున్న తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, తామేమొ గొంతెమ్మ కోరికలు కోరుకోవడం లేదన్నారు. తమను వెంటనే క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు.పంచాయితీ కార్యదర్శులు బలవంత్‌రెడ్డి, నరసింహ, దత్తురెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్‌పల్లిలో కంటి వెలుగు శిబిరం



ఉట్‌పల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మండలంలోని ఉట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి ఉపాధ్యక్షులు పండరి యాదవ్, కురుమ యూత్ సంఘం అధ్యక్షులు భీమన్నలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పండరి యాదవ్, భీమన్నలు మాట్లాడుతూ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని అవసరమున్న అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**సిర్గాపూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎనంపీపీ ఉపాధ్యక్షురాలు ప్రయగబాయి మాధవరావు అన్నారు.సోమవారం సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్‌గామ్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోనే ఏర్పాటు చేయడంతో వృద్దులకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. వైద్య సిబ్బంది గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు సదస్సుకు వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందు గోలీలు, కళ్లా అద్దాలను పంపిణీ చేశారు. అవసరమైన వారికి శ్రస్త చికిత్సలు అవసరమైనచో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేస్తామన్నా రు. వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శి వార్డు మెంబర్లు, లక్ష్మిబాయి, గోపాల్‌రావు, కవిత, సాయిలు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, గ్రామపెద్దలు జ్ఞానేశ్వర్‌పాటిల్, నాగ్‌నాథ్‌రావు, వెంకట్‌రావు, మాల్వారి పాల్గొన్నారు.

## నేటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

**-బిఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే పిలుపు**

**ఝరాసంగం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తారీఖున నిర్వహించనున్న మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని, అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి సల్పాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పిలుపు నిచ్చారు. సోమవారం మండలం లోని కప్పాడ్, తుమ్మన్‌పల్లి, కొల్లూర్, కక్కరవాడ గ్రామాల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి నర్సన్నపాటిల్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ ఎంపిపి అధ్య క్షులు బొగ్గుల సంగమేశ్వర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభా ష్‌రావు, సర్పంచ్‌లు, నాయకులు కిషన్, శివరాజ్ పాటిల్, బస్వరాజ, రమేష్‌పాటిల్, రచన్నపాటిల్, కుత్బోద్దిన్, షేక్‌సొహైల్, బోజిరెడ్డి, జగదీశ్, సంజీవ్, విఠల్‌రెడ్డి, రాజ్‌పాటిల్, నర్సింహులు, వీరారెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, మతిన్, రోషన్, జమీర్, రమేష్, సిమోన్ తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో ఇఫ్తార్ విందులు

**హత్నూర ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్దార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమానికి టిపిసిసి ప్రదానకార్యదర్శి అవుల రాజిరెడ్డి హజరయ్యారు. ఉపవా సాలు ఉన్న ముస్లీమ్ సోందరులకు ఖర్జురపండ్లు ఇచ్చి దీక్షను విరమింపచేశారు.కార్యక్రమంలో పిసిసి మైనార్టీసెల్ కార్యాదర్శి ఎం.ఎ.హకీమ్,నాయకులు శ్రీనివాస్‌గౌడ్,నర్సింహ్మారెడ్డి, అంజనేయులు, దుర్గారెడ్డి,వెంకట్‌రెడ్డి, జగన్, శ్రీకాంత్, సజ్జాద్,సాయికుమార్,హరీష్ వర్దన్ తదితరులు పాల్గోన్నారు.

### శేర్‌ఖాన్‌పల్లిలో...

శేక్‌ఖాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విఫ్తార్ విందుకు శాసనసభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు.ముస్లీమ్ సోమదరులకు ఖర్జురపండ్లు తినిపించి ఉపవాసదీక్షను విరమింపచేశారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగా మతసామరస్యానికి ప్రతీకని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ ముస్లీమ్‌లతో పాటు, జడ్పీటిసి అంజేనేయులు, సర్పంచ్ లక్ష్మినారాయణ,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.



నల్లబ్యాడ్జీలు దరించి ఎంపిపి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల దృశ్యం

## మండల పరిషత్ ముందు కార్యదర్శుల నిరసన

**న్యాల్‌కల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** తమను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రొబీషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న తమను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రొబిషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాసన సభ సాక్షిగా హామి చేశారని, ప్రభుత్వం చేసిన హామినే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, తామేమి గొంతెమ్మ కోరికలు కోరుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల చెంతకు చేరేలా కృషి చేస్తున్న తమపై ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శించడం సరికాదన్నారు. తమను వెంటనే రెగ్యూలర్ ఉద్యోగులగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

## రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నిరసన



నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**హత్నూర ఏప్రిల్ 17,ప్రభాతవార్త:** జూనియర్ పంచాచతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారించాలని,తమ రెగ్యూలరైజెషన్‌పై ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రం సంఘం పిలుపు మేరకు హత్నూర మండలం లోని వివిద గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు సోమవారం హత్నూర మండలం ప్రజాపరిషత్ కార్యలయం ముందు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఆమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన



పాఠవాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ అంజయ్య దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మండలంలోని నంది కంది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మండల విద్యాధికారి డి అంజయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ పాఠశాలలో నిర్మాణం పనులు 80 శాతం వరకు పూర్తయినట్లు ప్రకటించారు. రెండు మరుగుదొడ్లు, అసంపూర్తిగా ఉన్న ప్రహరి గోడ, వంట గది, పేయింటింగ్ పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. 20 రోజుల్లో నిర్మాణ పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్ పేర్కొన్నట్లు వివరించారు. 2023-24 విద్యాసం వత్సరం ప్రారంభం నాటికి నూతన పాఠశాల భవనం అందుబాటులో ఉంటుందన్నారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కాన్వోప్రాత్ర, పంచాయిరాజ్ ఏఈ కృష్ణ, సిఆర్‌పిలు రాజేశ్వర్, ఝన్సీరాణి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ధర్మారం ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరపాలి

**కాంగ్రెస్ టిపిసిసి రాష్ట నాయకులు ఆంజనేయులుగౌడ్**



వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నత్నాయపల్లి ధర్మారం పరిదిలో ఉన్న ప్రభుత్వ భూమి 630 ఎకరాల భూమి పై అధికారులు సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం నర్సాపూర్‌లోని మండల తహాశీల్దార్‌కార్యాలంలలో అట్టి భూముల్లో కబ్జాఉన్న రైతులతో కలిసి మండల తహాశీల్దార్ ఆంజనేయులుకు ఒక వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ ధర్మారం భూములు మస్లీంలకు సంబందించినది కాగా నాగయ్య పేరు ఎలా వచ్చింది, ఎవ్వరు నాగయ్య పేరున డాక్యుమెంట్ చేశారో తెలియదు, వారసులు లేకుండా ఈ భూమి రిజిస్ట్రేషన్ ఎలా అయ్యిందో తెలయదు ,ఈమేరకు ఈ భూమిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి ఈ భూమిలో కబ్జాలో ఉన్న నత్నాయపల్లి గ్రామ రైతులకు పట్టాలు చేయించాలని ఆయన డిమాం డ్ చేశారు. గతంలో అప్పటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పేద ప్రజలకు ఇవ్వాలని ఎన్నో పోరాటాలను చేశారని గుర్తు చేశారు. అంతేగాక 15 సంవత్సరాల నుండి కూడ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఈభూములివ్వాలని పోరాటాలు చేస్తుందన్నారు. ధర్మారం భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు.కొంతమంది అధికార పార్టీ నాయకులు అధికారులపై వత్తిడి తెచ్చి ఈ భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఈమేరకు స్తానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధర్మారం భూముల అక్రమాలపై స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కబ్జాలో ఉన్న నత్నాయపల్లి గ్రామ పెద రైతులకు న్యాయం చేయాలన్నారు.భూఅక్రమణ దారులు ఈ భూమిని కాజేయాలని పన్నాగాలు పన్నుతున్నారని అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధర్మారం భూములపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఈ భూముల్లో చొరబడితే తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని అన్నారు. ప్రజా ఉద్యమం ద్వార పేద రైతులకు ఈ భూమిని ఇప్పించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని కబ్జాలో ఉన్న పేద రైతులకు పట్టా సర్టిఫికెట్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమయంలో ఆంజనేయులుగౌడ్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ్, నత్నాయపల్లి గ్రామస్తులు ,రైతులు తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**నర్సాపూర్, ఏప్రిల్ 17.ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దచింతకుంట సర్పంచ్ గుండె శివకుమార్‌న తండ్రి గుండె నర్సయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సిహెచన మదన్‌రెడ్డి పెద్ద చింతకుంట గ్రామానికి వెళ్లి సర్పంచ్ శివకుమార్‌ను ఓదార్చి నఆయనకు మనోధైర్యం కల్పించారు. సర్పంచ్ తండ్రి మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సర్పంచ్ శివకుమార్ తండ్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు, వైస్ ఎంపిపి వెంకట నర్సింగరావు, గ్రామస్తులు తదితరులు నర్సింలు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియ జేవారు.



పుట్ట నర్సింగరావును శాలువాతో సన్మానిస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

## గుమ్మడిదల నూతన కాంగ్రెస్ రథసారథిగా పుట్ట నర్సింగరావు ఏకగ్రీవంగా ఎన్నిక

**పటాన్‌చెరు. ఏప్రిల్17 ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పుట్ట నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం కాట శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు, శాలువాతో పట్ట నర్సింగరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుట్ట నర్సింగరావవు మాట్లాడుతూ నాపై మండల సీనియర్ నాయకులు, నియోజవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కొత్త, పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరి సలహా తీసుకుంటూ అందరినీ కొలుపుకొని ముందుకెళ్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించే దిశగా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, ఎంపీటీసీ సురభి నాగేంద్రగౌడ్, గోవర్ధన్‌గౌడ్, సత్యాగౌడ్, పడమటి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దుల పెంటారెడ్డి, మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 87 శాతం కంటి వెలుగు పూర్తి : ఎంపీపీ



కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లద్దాలను అందజేస్తున్న జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, ఏప్రిల్17 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరం పెద్దశంకరంపేట మండలంలో ఇప్పటి వరకు 87 శాతం పూర్తయినట్లు ఎంపీపీ జంగం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ముగింపు కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో 20 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 17,800 మంది పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు తీసుకున్నారన్నారు. మిగతా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయని, ఈ కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని మాద్చచ్‌పల్లి గ్రామంలో రూ.30 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులకు ప్రారం భోత్సవం చేశారు. 20 శాతం ఎస్‌డీఎఫ్, 10 శాతం ఉపాధి నిధులతో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సహకారంతో పనులు చేపడతున్నామన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.వైస్ ఎంపీ పీ లక్ష్మీ రమేష్, సర్పంచి రమ్య అశోక్, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అల్లాదుర్గంలో యజ్ఞ సినిమా షూటింగ్ షురూ



సినిమా షూటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, ఏప్రిల్17 ప్రభాతవార్త:** ఆర్ఆర్ మూవీస్ క్రియేషన్స్ బ్యానర్‌పై సుభాష్‌రావు దేశ్‌పాండే సమర్పణలో చిలకోటి రఘురాం నిర్మాతగా ఆకుల చేలపల్లి విఠల్‌గౌడ్ సహ నిర్మాతగా నిర్మిస్తున్న తెలుగు చలన చిత్రం యజ్ఞ షూటింగ్ మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో పోరాట సన్నివేశాలు అద్భుతంగా చిత్రీకరించారు. వేలాది మంది ప్రజలు ఈ షూటింగ్‌ను తిలకించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం చిక్కజల్లు ప్రసాద్, కోడైరెక్టర్ బీపీఎస్. మురళీ కృష్ణ, ఫైట్ మాస్టర్ హుస్సేన్ బాయ్, కెమెరామెన్ జేకే. కృష్ణమనాయుడు, సంగీతం లక్ష్మణ సాయి, నటీనటులు శివ, రామకృష్ణ, గోవ జ్యోతి, పూజాశ్రీ, అవినాష్, చెన్న కేశవ నాయుడు, రావు, ఎంపీ. సుబ్బారెడ్డి ఎస్‌పీగా, ఎం. తుకారం ఎస్ఐగా, అసిస్టెంట్ డైరెక్టర్ ఫణింద్ర ప్రసాద్, విలన్‌గా అవన్నీ వారియర్‌లు నటించారు. బేతాళుని జాతర ఉత్సవాల్లో ఫైటింగ్ కార్యక్రమాలు ఆది, సోమవారల్లో నిర్వహించడంతో జాతరకు వచ్చిన భక్తజనం సినిమా షూటింగ్‌ను ఆసక్తిగా తిలకించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్ తదితరులు ఉన్నారు.

## నిజాయితీని చాటుకున్న యువకుడికి సన్మానం



నిజాయితీని చాటుకున్న యువకుడు అనిల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**నర్సాపూర్, ఏప్రిల్ 17.ప్రభాతవార్త:**

ఆర్టీసి బస్‌లో పర్స్ దొరకగా నిజాయితీగా నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చి తన నిజాయితిని చాటుకున్న యువకునికి సన్మానం చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాల్లోకి వెలితే....మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పాత్‌లోత్ అనిల్ హైద్రాబాద్ లో బోదన్ డిపోకు చెందిన ఆర్టీసి బస్‌లో నర్సాపూర్ రావడానికి ఎక్కాడు. ఈక్రమంలో సికింద్రాబాద్ జూబ్లీ బస్ డిపో వద్ద ఒక ప్రయాణీకుడు ఈ బస్‌లోనే ఎక్కి కూర్చున్నాడు, కాగా ఆ ప్రయా ణీకుడు గుమ్మడిదలలో దిగిపోయాడు. ఆ ప్రయాణీకుడు తనపర్స్‌ను బస్‌లోనే మర్చిపోయాడు. ఇదే బస్‌లో ప్రయాణిస్తున్న బ్రాహ్మణపల్లి కి చెందిన అనిల్ కు ఈ పర్స్ దొరికింది కాగా ఈ పర్స్‌లో 5 వేల నగదు రూపాయిలు, క్రిడెట్ కార్డులు కలిగి ఉన్నాయి. ఈమేరకు అనిల్ నర్సాపూర్‌లో బస్ దిగగానే ఈ పర్స్‌ను నర్సా పూర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు.దీంతో పర్స్‌లో ఉన్న ఫోన్ నెంబర్ తో సదరు వ్యక్తికి ఫోన్ చేయగా పర్స్‌ను పోగొట్టుకున్న వ్యక్తి అట్టి పర్స్‌ను పోలీస్ స్టేసన్‌కు వచ్చి తన వివరాలు చెప్పి తన పర్స్‌ను తాను తీసుకెళ్ళాడు. ఇందుకు బ్రాహ్మణ పల్లి గ్రామ నివాసి యువకుడు అనిల్ ను ఆ గ్రామ పాఠశాలలో తన నిజాయితిని చాటుకుకొని ఎవ్వరి పర్స్ ను వారికి అప్పగించినందులకు పాఠశాల ఉపాధ్యాయులు శాలూవాతో ఘనంగా సన్మానించారు. అనిల్ నిజాయితిని మెచ్చుకొని అబినందిం చారు. అనిల్ ను ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా ఉండాలని వారు విధ్యార్థులకు తెలియజేశారు.

### హెచ్‌సీఎల్ జిగ్గా సంచికకు దరఖాస్తుల ఆహ్వానం

యుఎస్ అంతర్జాతీయ సంస్థ హెచ్‌సీఎల్ భారతదేశంపు ప్రీమియర్ క్రిటికల్ రీజనింగ్ ప్లాట్‌ఫామ్ హెచ్‌సీఎల్ జిగ్గా 4వఎడిషన్ కోసం దరఖాస్తులు తెరిచామని వెల్లడించారు. ఈ భారతదేశ వ్యాప్త కార్యక్రమాన్ని భారతదేశపు అగ్రగామి ప్రాబ్లమ్ సాల్వర్స్ కమ్యూనిటీని నిర్మించే లక్ష్యంతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం గురించి బ్రాండ్ హెచ్‌సీఎల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్‌హెడ్ రజత్ చందోలియా మాట్లాడుతూ హెచ్‌సీఎల్ వద్ద తాము కేవలం వ్యక్తుల సామర్థ్యం పెంపొదించడ మాత్రమే కాదు.. మొత్తం మీద సమాజం సామర్థ్యం పెంచాలనుకుంటున్నామన్నారు.



మహీంద్రా టిఎంఎస్ గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

## సమస్యల పరిష్కారానికి టిఎంఎస్‌ను ఆశీర్వదించాలి

**-మహీంద్రా గేట్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**జహీరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగారంలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘం ఎన్నికల్లో టిఎంఎస్ అభ్యర్థులను తమ ఓట్లతో ఆశీర్వదించాలని కర్మాగారం కార్మికులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచించారు. సోమవారం కర్మాగారంలో గేట్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులకు అందుబాటులో ఉండే యంజి రాములును తమ ఓట్లతో బలపర్చాలని సూచించారు. రాములు కార్మిక నాయకులుగా విజయం సాధిస్తే ప్రభుత్వం అండదండలతో కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. యాజమాన్యానికి అనుకూలంగా ఉండి కార్మికులకు ద్రోహం చేస్తున్న సిఐటియూ ను ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని వివరించారు. బస్సు గుర్తుకు ఓటేసి రాములను నాయకుడిగా ఎన్నుకుని తామెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని కార్మికులకు ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, టిఎంఎస్ అధ్యక్ష అభ్యర్థి యంజి రాములు, ప్రధాన కార్యదర్శి అభ్యర్థి శివకుమార్, మాజీ కార్మిక నాయకులు నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ రామారావు, ఎంఆర్ఎస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ, నారాయణ యాదవ్, రాంచందర్, కార్మికులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మున్సిఫ్ ఫౌండేషన్ చైర్మన్



ఇఫ్తార్ విందులో మున్సిఫ్ ఫౌండేషన్ చైర్మన్ యండి ముకీం దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిష్టనియమాలతో ఉండే రోజా విడుపుకై నిర్వహించే ఇఫ్తార్ విందులో మున్సిఫ్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది యండి ముకీం పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలో పిట్టలకేరి మజీదు వద్ద కౌన్సిలర్ ఇలియాస్ షరఫ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముకీం పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందును ఆరగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇలియాజన, షరీఫ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్త నిర్వహణపై కళా ప్రదర్శనలతో అవగాహన



కళా ప్రదర్శనల నిర్వహణ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ తదితరులు

**నర్సాపూర్, ఏప్రిల్ 17.ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం, హానికరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణపై కళా ప్రదర్శనల ద్వార ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు నర్సాపూర్ మున్సిఫల్ కమీష నర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిఫాలిటీ కార్యాలయంలో ఈ కళా ప్రదర్శనలు ఏవిదంగా నిర్వహించాలో తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక కళా సారథి, సమాచార పౌర సంబందాల శాఖ అధ్వర్యంలో మెదక్ జిల్లా కళాబృందం వారిచే నర్సాపూర్ పట్టణంలో నేటి నుండి కళా ప్రదర్శనల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కళా ప్రదర్శనలో కళాబృందం కళాకారులు తడి చెత్తను. పొడి చెత్తను వేరు చేయుట ,హానికర మైన వ్యర్థ పదార్థాలను ఏవిదంగా వేరు చేయాలో, ఇంటి వద్దకు వచ్చె చెత్త ఆటోలో చెత్తను వేరు వేరుగా చేసి వేయడం, తడిపొడి చెత్త, హానికరమై చెత్త నిర్వహణ పై వారు కళా ప్రదర్శనల ద్వార ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆట పాటల ద్వార అవగాహన కల్పిస్తారని తెలిపారు.నేటి నుండి పట్టణంలోని ప్రతి వార్డులో ఈ కళా ప్రదర్శనల కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఈమేరకు ప్రజలు ఈ కళా ప్రదర్శనలు తిలకించి అవగాహన కలిగి చెత్త నిర్వహణను చేసి పరిసరాలను, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఏప్రిల్ 17.ప్రభాతవార్త:** నేడు మంగళవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరలుతో మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకుగాను ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల, కార్యదర్శులు, నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్‌పిటిసీ బాబ్యానాయక్,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, వైస్ ఎంపిపి వెంకటనర్సింగరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు